శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు బిఏసిలో చర్చ జరిగింది. ముందు బడ్జెట్ మీద చర్చించాలని నిర్ణయం తెలియచేశారు. ఆ విధంగా అనుకుని సభ మొదలు పెట్టుకుంటున్నాము. అని నా భావన. దీనికి అభ్యంతరం ఏమివుంది? సర్క్యులేట్ చేయండి.

1.30 మ. స్పీకర్ గారిని అదే చెప్పమంటున్నాను. That is good for the entire House.

మిస్టర్ స్పీకర్: బిఏసిలోని నిర్ణయాలను ఇమ్మీడియట్‌గా సర్క్యులేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: మేము ఒకటే రెక్వెస్ట్ చేశాము. తెలంగాణా కొత్త రాష్ట్రం . కొత్త శాసనసభలో బడ్జెట్ సమావేశాల తొలి రోజు సమావేశం మొదలు అయింది. జానారెడ్డిగారు పెద్దలు, అనుభవజ్ఞులు కాబట్టి మీరు బడ్జెట్ మీద చర్చ ప్రారంభించి ఒక ఐదు నిమిషాలు మాట్లాడండి. రాజ్యాంగం ప్రకారం బడ్జెట్ పాస్ చేసుకునే బాధ్యత సభ మీద ఉంది. రైతుల ఆత్మహత్యలు, పవర్ సమస్యలపై సోమవారం మధ్యాహ్నం 4.00 గంటల నుండి ఎంతసేపైనా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి ఒక సత్‌సంప్రదాయాన్ని నిలబెట్టాలి. ఆ విధంగా సభలో ఉన్న మిత్రులందరూ సహకరించాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, what I would like to know from your kind self is, whether any Adjournment motion from any political party was given to the Hon'ble Speaker or not? If that has been given, the House wants to know whether those Adjournment Motions have been allowed or disallowed. Without mentioning that, we are going on with the Budget discussion. It is the responsibility of the Chair as well as all of us to know whether those Adjournment Motions have been allowed or disallowed. That has to be spoken first. Please spell out whether the Adjournment Motions have been allowed or disallowed. The Hon'ble Speaker had said that after the Question Hour, the Adjournment Motions will be allowed or disallowed. So, first that needs to be spelled out.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, ఏ పార్టీ, ఏ విషయం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిందో అది మీరు సభలో చదవాలి. అడ్జర్న్‌మెంట్ మోషన్ అలౌ చేస్తే దాని మీద చర్చ చేపట్టండి. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజెలౌ చేస్తే ఆ విషయం చెప్పండి. వాటి గురించి చెప్పకుండా ముందుకు పోవడం మంచి పద్ధతి కాదు.

MR.SPEAKER : All the Adjournment Motions given notice of by Sri Jana Reddy garu, Sri E.Dayakar Rao, Sri K. Laxman, Sri R. Ravindra Kumar, Sri Sunnam Rajaiah regarding 'the suicides committed by farmers' are disallowed.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ (మొదటి రోజు)

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, తెలంగాణ ప్రజల బలీయమైన ఆకాంక్ష 60 సంవత్సరముల ఉద్యమాలు , ఆందోళనలు మరియు పోరాటాల ఫలితంగా అనేక అంశాల ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగింది . ప్రజలందరూ సంతోషించారు. ప్రజలందరి ఆకాంక్షగా ఈ నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. మనం రాష్ట్రంలో నూతన శాసన సభను ఏర్పాటు చేసుకున్న సందర్భంలో తొలి బడ్జెటు ప్రసంగంలో నేను మాట్లాడడం చాలా సంతోషంగా ఉంది.

ప్రత్యేకంగా ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి 60 సంవత్సరములుగా అనేక ఉద్యమాలు చేశాము. ఆ పోరాటాల ఫలితంగా తెలంగాణా ప్రజలకు శ్రీమతి సోనియా గాంధీ గారు అందించిన కానుక ఇది. ఎన్ని అవంతారాలు, అవరోధాలు వచ్చినప్పటికి వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పార్లమెంటు సాక్షిగా, యుద్ధ వాతావరణం సృష్టిస్తున్న తరుణంలో, అక్కడ పార్లమెంటులో ఏమి జరుగుతున్నదోననే భావన ఏర్పడిన సందర్భంలో, అటువంటి ప్రమాద పరిస్థితులు ఉన్నటువంటి తరుణంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి శ్రీమతి సోనియాగాంధీ గారు, అధిష్టాన వర్గం, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం ప్రకారం తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది. అందుకు నా తరపున తెలంగాణ ప్రజల తరపున వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . అంతేకాదు ప్రజలందరికీ అభినందనలు తెలియ చేయవలసిన అవసరం ఉన్నదని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకంగా పవనాలు వీస్తున్నప్పటికీ, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, చేసిన కృషికి కృతజ్ఞత అనేది అతి ముఖ్యమైన విషయం . అందుకు ఈ తెలంగాణ ప్రజల తరుపున, ఈ సభ తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నాను .

అదేవిధంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు. ఇదే సందర్భంలో ఒక తీవ్రమైన , బాధాకరమైన విషయాన్ని తెలియజేస్తున్నాను. అనేక అవమానాలకు, అవరోధాలకు కాంగ్రెసు పార్టీ ఎదురొడ్డి పార్టీని పణంగా పెట్టి తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసిన తరుణంలో ఈరోజు మీరందరు ప్రత్యక్షసాక్షులుగా చూస్తున్నటువంటి పరిస్థితులను వివరిస్తాను. మా పార్టీ నుండి ఎన్నికైన శాసన సభ్యులు రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట విరుద్ధంగా ఈ శాసనసభలో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని వ్యతిరేకించి ప్రభుత్వ పార్టీలోకి వెళ్లడమనేది చాలా విచారకమైన విషయం, చాలా బాధాకరం. అధ్యక్షా, ఒకవేళ దీనిని ఎవరు ప్రోత్సహించినా తప్పే అవుతుంది. అది అప్రజాస్వామికం. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు, అర్థం చేసుకుంటున్నారు . ఈ రోజు వారంతా కాంగ్రెసు పార్టీ హయాంలో కూడా ఆ విధంగా జరిగిందని అంటున్నారు. దానిని ఆ రోజున నేను ఇంటర్నల్‌గా వ్యతిరేకించాను. నేను ఆ విధంగా విభేదించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

(అంతరాయం)

నూతన రాష్ట్రంలో నూతన ఒరవడిని సృష్టించి ప్రజాస్వామ్యబద్ధంగా నీతి వంతంగా పారదర్శకంగా పరస్పర సహకారంతో పనిచేస్తూ తెలంగాణా రాష్ట్రంలో అభివృద్ధిని సాధించాలని మీరు అంటున్నారు. అటువంటి మీరు ఇలా చేయడం మీకు నైతికత అవుతుందా? ఇది ప్రజాస్వామ్యబద్ధమా? మీ (గౌరవ సభాపతి) సాక్షిగా సభలో ప్రతిపక్షం వైపు నుండి అధికారపక్షం వైపుకు వెళ్లి కూర్చున్నారు. అంతకంటే మీకు ఏమి సాక్ష్యం కావాలి? ఇటువంటివాటిని ఎవరు ప్రోత్సహించినా సరైంది కాదని తెలియ చేస్తున్నాను. ఈ సభనుండి ఒక నూతన ఒరవడిని సృష్టించి ప్రజాస్వామ్యానికి ప్రతీకలుగా నిలుద్దామని విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకోసం తెలంగాణా ప్రభుత్వంలో ఒక నూతన ఒరవడిని సాధించాలని కోరుతున్నాను.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు విషయంలో నేను అగ్రభాగాన నిలబడి, ఆ ప్రాంత నాయకులను ఎదిరించి, అధిష్ఠానానికి నచ్చచెప్పడం జరిగింది. ఆ విధంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడడానికి మేము అగ్రభాగాన నిలబడకపోతే తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యేది కాదని అందరూ గమనించాలి. అధ్యక్షా, ఏది ఏమైనా ఈ నూతన ఒరవడిని సృష్టించి మీ సాక్షిగా, పార్లమెంట్ సాక్షిగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేస్తే తెలంగాణా సభలో తెలంగాణా సాక్షిగా అనైతిక, అప్రజాస్వామిక విధానం, రాజ్యాంగ ఉల్లంఘన జరగకూడదని, ఈ విషయానికి సంబంధించి తమరి (గౌరవ సభాపతి) తీర్పుకొరకు ఎదురు చూస్తున్నాను. ఈ విషయంలో సాధ్యమైనంత త్వరగా తీర్పు ఇవ్వాలని కోరుతున్నాను. నా ప్రసంగాన్ని మరల సోమవారం కంటిన్యూ చేస్తానని తెలియ చేస్తున్నాను.

The House is adjourned to meet again at 10.00 AM on Monday, the 10th day of November, 2014.

(The House then adjourned at 1.43 PM to meet again at 10.00 AM on Monday, the 10th day of November, 2014.)